# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

**India's National Spiritual Newspaper**

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXX | YEAR OF OUR LORD JESUS CHRIST, 2024 DECEMBER | NO. 01


## THE HOLY BIBLE

Please memorize this portion

లూకా సువార్త 1:28-35

28. ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచి-
దయాప్రాప్తురాలా నీకు శుభము, ప్రభువు నీకు
తోడైయున్నాడని చెప్పెను.

29. ఆమె ఆ మాటకు బహుగా తొందరపడి - ఈ
శుభవచనమేమిటో అని ఆలోచించుకొనుచుండగా

30. దూత మరియా, భయపడకుము, దేవునివలన
నీవు కృపపొందితివి.

31. ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని
ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు.

32. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడన-
బడును, ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన
దావీదు సింహాసనమును ఆయన కిచ్చును.

33. ఆయన యాకోబు వంశస్థులను యుగయుగములు
ఏలును, ఆయన రాజ్యము అంతములేనిదై
యుండునని ఆమెతో చెప్పెను.

34. అందుకు మరియ నేను పురుషుని ఎరుగనిదాననే,
యిదేలాగు జరుగునని దూతతో అనగా

35. దూత-పరిశుద్ధాత్మ నీ మీదికి వచ్చును, సర్వోన్న-
తుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు
శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును.

# క్రీస్తునందు దేవుని సమాధానము!

THE PEACE OF GOD IN CHRIST!

Embracing the True Spirit of Christmas!

## నిజమైన క్రిస్మస్‌ను ఆలింగనము చేసుకొనడము!


గౌరవనీయురాలైన ముఖ్య సంపాదకురాలు, రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి




సెలవు సమయము ప్రారంభమగుచుండగా, లోకము ఉత్సవాల ఉత్సాహపూరిత ప్రదర్శనలతో, మెరిసే దీపాలతో మరియు సంతోషకరమైన క్యారల్స్‌తో అలంకరించ-బడినది. అయినప్పటికి, ఈ ఉత్సవాల మద్యలో, సమాధానము, స్వస్వత మరియు నిరీక్షణ కొరకు లోతైన కోరిక మానవ హృదయములో చాలా కాలము పాటు ఉంటుంది. క్రిస్టమస్-యేసుక్రీస్తు యొక్క పుట్టుక ఉత్సవము. సాంప్రదాయ పండుగలను మించి రూపాంతరము తీసుకొనివచ్చే సమాధానకరమైన వర్తమానమును ఇది తీసుకొనివస్తుంది. క్రీస్తు ద్వారా మనము సంతోషకరమైన సమయమును మాత్రమే కాదు అయితే లోతైన, శాశ్వతమైన సమాధానము స్వస్థతను మరియు పాపమునుండి, అవమానమునుండి లోకములో ఉన్న చింతలనుండి విడుదలను తీసుకొని వస్తుంది.

### క్రీస్తుపుట్టుకయందు దేవుని సమాధానము!

క్రిస్టమస్ కథ, మత్తయి మరియు లూకా సువార్తలలో వివరించబడినది, మానవజాతికి ఒక నూతన నిరీక్షణను ప్రకటిస్తుంది.


తరువాయి భాగము 4వ పేజిలో




## ప్రతిధ్వనించు పిలుపు

### క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశము !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

★ Please Subscribe and Share ★

ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)



## from your dearly beloved brother...



**తనకు మొఱ్ఱపెట్టువారికందరికి తనకు నిజముగా మొఱ్ఱపెట్టువారి కందరికి యెహోవా సమీపముగా ఉన్నాడు (కీర్తనలు 145:18).**

క్రీస్తుయేసునందు ప్రియులారా,

అన్ని నామముల కన్న పై నామమైన, మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తుయొక్క ఆశ్చర్యకరమైన నామములో మీకు శుభములు తెలియజేయుట అనేది మాకు గొప్ప అవకాశము.

అవును, దేవుడైన యేసుక్రీస్తు యొక్క కృపచేత మేము క్షేమముగా ఉన్నాము. ప్రభువు తన శక్తిచేత మా జతపనివారిని తాకాడు మరియు అనేక వ్యాధులనుండి మరియు మానసిక వేదనలనుండి స్వస్థపరచాడు.

దేవుని కృపచేత మేము అక్టోబర్ 19, 2024వ తేదిన స్త్రీలకొరకు ఒక ప్రత్యేక క్యాంపును నిర్వహించాము. సహోదరి. ఏంజెలిన్ సెల్వకుమారి, మా ప్రధాన సంపాదకురాలు దేవుని యొక్క వర్తమానమును



*Special camp for ladies at Main Church*

అందించారు. మీటింగ్‌కు హాజరైన స్త్రీలు వారి వ్యక్తిగత జీవితములలో మరియు కుటుంబ జీవితములలో స్వస్థపరచే దేవుని హస్తమును ఆనందించారు.



*JOSHUA WARRIORS Men's Camp at Mahabalipuram*

అదే విధముగా మేము ఒక్కరోజు జాషువా వారియర్స్ అనే పేరు క్రింద పురుషుల కొరకు ప్రత్యేకముగా క్యాంపును చెన్నైనుండి 60 కిలోమీటర్ల దూరము ఉన్న మహాబలిపురము దగ్గర ఒక క్యాంపు స్థలములో కలిగియుంటిమి. మేము మా స్వంత చిన్న బస్సులతో పాటు ఒక బస్సును బాడుగకు తీసుకొని ఉంటిమి. 70 మంది పురుషులు ఈ క్యాంపుకు హాజరయ్యారు. ప్రత్యేకమైన ప్రసంగీకులు ప్రసంగించారు. ఆడుకొనే సమయము, ప్రార్థన సమయము, పంచుకొనే సమయము మరియు సమర్పించుకొనే సమయము అను మొదలగునవి ఈ కార్యక్రమములో ఉండెను. విశ్వాసములో వెనుకబడిన కొంతమంది పురుషులు కన్నీళ్లతో ముందుకు వచ్చారు మరియు యేసుక్రీస్తుకు వారి జీవితములను సమర్పించారు.

### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబడ్డులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

HON. EDITOR-IN-CHIEF
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
HON. MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.

EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com
YOUTUBE CHANNEL
Echo of His Call

వారు సంఘముగా కూడుకొందురు మరియు వారిలో జరిగిన మార్పు ద్వారా పరిచర్యలో పాలుపంపులు పొందుదురు. మేము ఉదయకాలపు భోజనము, స్నాక్స్ మరియు టీ అదే విధముగా టీ-షర్ట్ ప్రతి ఒక్కరికి ఉచితముగా అందించాము. వారి కొరకు ప్రార్థించుము.

మీవలె, మేమందరము ఈ నెలలో  సజీవుడైన మరియు ప్రేమగల రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క పుట్టినరోజు సందర్భముగా సువార్త కార్యక్రమములను నిర్వహించడములో తీరికలేకుండ ఉన్నాము. సువార్త అందని ప్రజలను మన బహుమానములు, ఆహారము, వస్త్రములు, సంఘకార్యక్రమములు, ఔట్‌రీచ్ కార్యక్రమములు అను మొదలగువాటిద్వారా చేరుటకు ఇది ఉత్తమ సమయము. దయచేసి మా తోటి పనివారందరి మంచి ఆరోగ్యముకొరకు ప్రార్థించుము.

ప్రార్థన మరియు సహకారము ద్వారా 2024 సంవత్సరమంతయు మమ్ములను ఎత్తిపట్టుకొనిన మా ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులకు మేము ఎంతగానో కృతజ్ఞులమైయున్నాము. భయంకరమైన కష్ట సమయాలలో, ప్రభువు మేము భయపడుటకు అనుమతించలేదు ఏలయనగా ఆయన మాతో అన్ని సమయాలలో ప్రయాణము చేయుచుండెనని మేము సాక్ష్యము చెప్పగలము. ఆయన దుడ్డుకఱ్ఱయు, దండమును మమ్ములను బలపరచి మరియు ఆదరించెను. .... నీ దుడ్డుకఱ్ఱయు నీ దండమును నన్ను ఆదరించును కీర్తనలు 23:4. నూతన సంవత్సరము ఆయన పిల్లలకు ఆశీర్వాదకరముగా ఉంటుందని మేము ఆశించుచున్నాము.

మాటలకంటే అధికముగా మేము ఎంతగానో మిమ్మును ప్రేమించు-చున్నాము మరియు మేము మీ కొరకు మీ ప్రియులకొరకు ప్రార్థించుచున్నాము.

యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడునుగాక, యెహోవా నీకు తన సన్నిధిని ప్రకాశింపజేసి నిన్ను కరుణించునుగాక, యెహోవా నీ మీద తన సన్నిధి కాంతి ఉదయింపజేసి నీకు సమాధానము కలుగజేయునుగాక. సంఖ్యాకాండము 6:24-26.

మేము మీకు హ్యాపి క్రిస్టమస్ మరియు 2025 ఆశీర్వాదకరమైన నూతన సంవత్సరమును తెలియజేయుచున్నాము!

క్రీస్తుయేసునందు మీ సేవకులు

***Pr. Alex Samson Sam***
***Pr. S. Sam Selva Raj***
(+91) 98410 71858 / (+91) 98412 71858
E.mail : sam@echoofhiscall.org

***

## దయచేసి గమనించండి: ప్రతిధ్వనించుపిలుపు చదువరులు

మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ 5 నిమిషముల వర్తమానములను తెల్లవారుజామున 2 గంటలనుండి తమిళ్, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీ బాషలలో ప్రతిదినము ప్రసారము చేయుచున్నాము. వర్తమానములను చూడటము ద్వార మీరు దేవుని కృపను పొందుకొనగలరు.

అంతేకాకుండ, నా మొబైల్ నంబర్సను మీమొబైల్ ఫోన్స్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

***

... వీరందరును, వీరితోకూడ కొందరు స్త్రీలును, యేసు తల్లియైన మరియయు ఆయన సహోదరులును ఏకమనస్సుతో ఎడతెగక ప్రార్థన చేయుచుండిరి. అపొస్తలుల కార్యములు 1.14

తమిళనాడులోని దక్షిణ జిల్లాలోని దైవజనులతో కలసి ప్రార్థించుటకు మేము కోరుకొనుచున్నాము.

## దేవుని పిల్లలు మరియు ప్రపంచ సమాధానము కొరకు విడుదల ప్రార్థన!

స్థలము: ప్రతిధ్వనించు పిలుపు ప్రపంచ సమాధాన ప్రార్థన కేంద్రము,
అల్వార్‌కోయిల్ జంక్షన్, వట్టామ్ రోడ్,
ఎరనియల్- థుకలయ్ ముఖ్య రస్త,
నెయ్యూర్ పోస్టు, కన్యాకుమారి జిల్లా-629 802.

సమయము: 13-12-2024
రెండవ శుక్రవారము
ఉదయము 10 నుండి
మద్యాహ్నము 12 వరకు



### పాస్టర్. శ్యామ్ సెల్వ రాజ్ తన పరిచర్య యొక్క పనివారితో జాయిన్ అవుతారు

పాస్టర్. శ్యామ్ సెల్వరాజ్‌గారు కన్యాకుమారి జిల్లాలో జన్మించి దేవుని పిలుపును పొందుకున్నారు మరియు ఆయన పలురకములైన పరిచర్యలను గడచిన 55 సంవత్సరములనుండి కలిగియున్నారు, వీటన్నిటిని చెన్నైలోని ప్రధాన కార్యాలయమునందు కలిగియున్నాడు.

దేవుని ప్రత్యక్షత ప్రకారముగా, ఆయన చిత్తమైతే ఈ సభ ప్రతి నెల రెండవ శుక్రవారము ఉదయము 10 గంటలనుండి జరుగును. రోగులకొరకు ప్రార్థనలు చేయబడును. ప్రభువైన యేసు అద్భుతకార్యములను చేయును.

ప్రభువుచేత బలపరచబడిన దేవుని పిల్లలు ఇందులో పాలుపంపులు పొందుకొనగలరు. దూరముగా నివసించుచున్న దేవుని పిల్లలు ఈ ప్రార్థన పట్ల భారము కలిగియున్నట్లయితే అదే సమయములో వారు ఉన్న స్థలములలో నుండే ప్రార్థన చేయగలరు.

పరిపాలన కమిటీ: ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలు సెల్: 98412 71858

1వ పేజి తరువాయి భాగము...

దూతలు గొఱ్ఱెలకాపరులకు ప్రకటించాయి, సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానమును కలుగునుగాక అని దేవుని స్తోత్రము చేయుచుండెను! లూకా 2:14, ఈ యస్ వి వర్షన్. ఈ ప్రకటనలో, క్రీస్తు పుట్టుక సంతోషముతో వేరుచేయలేని విధముగా సమాధానము జతపరచబడినది- మానవాళిని దేవునితో సమాధానపరచడములో ఆయన చూపే ప్రగాఢ ప్రభావం గురించి ఒక సంగ్రహావలోకనం.

యెషయా ప్రవచనము ఈ వర్తమానమును చాలా చక్కగా ఆకట్టుకుంటుంది. ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజము మీద రాజ్యభారముండును. ఆశ్చర్య-కరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును. యెషయా 9.6, ఈ యస్ వి. సమాధానాధి-పతి అనే టైటిల్ పాపము మరియు పోరాటము చేత చెడిపోయిన లోకమునకు సమాధానమును తీసుకొని-వచ్చుటకు యేసు యొక్క మిషన్‌ను కప్పి ఉంచుతుంది.

## మా లంగరుగా దేవుని సమాధానము!

జీవితము యొక్క అల్లకల్లోల క్షణములలో, దేవుని సమాధానము మన ఆత్మలకు ఒక లంగరు అవుతుంది. అపొస్తలుడైన పౌలు ఫిలిప్పీయులకు ఈ విధముగా వ్రాశాడు. దేనిని గూర్చియు చింతించకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము క్రీస్తుయేసునందు మన హృదయములకును తలంపులకును కావలియుండును 4:6-7. ఈ సమాధానము రూపాంతరము చెందునది, జీవితము యొక్క తుపానుల మధ్యలో క్షేమమును మరియు శాంతిని అనుగ్రహిస్తుంది. క్రీస్తు ద్వారా, మనము దేవునితో సమాధానము కలిగియుండుటకు ఆహ్వానించ-బడ్డాము అది మనకు ఆయన సన్నిధి మరియు శ్రద్ధను మనకు నిశ్చయముగా తెలియజేయును. పండుగ సమయము లేక వ్యక్తిగత బాధ సమయాలలో ఆయన సమాధానము మనలను చుట్టుముడుతుంది, మనము ఒంటరివారము కామని మనకు జ్ఞాపకము చేస్తుంది.

## పాపము మరియు అవమానమునుండి స్వాతంత్ర్యము!

క్రిస్టమస్ యొక్క అత్యంత శక్తివంతమైన వర్తమానములలో ఒక వర్తమానము ఏమనగా పాపము మరియు అవమానము నుండి యేసుక్రీస్తు ద్వారా విడుదల అనుగ్రహించబడుట. పాపము మరియు నేరముచేత గుర్తించబడిన మానవత్వం యొక్క విచ్ఛిన్నత, అనేకసార్లు చాలని మరియు అవమానము అనే భావనలలో ఫలితమునిస్తుంది. యేసు పుట్టుక విడుదలలో దేవుని జోక్యమును గుర్తిస్తుంది. గాబ్రియేలు దేవదూత మరియతో నిశ్చయముగా ఈ విధముగా చెప్పాడు, దేవునికి అసాధ్యమైనది ఏదియు లేదు. లూకా 1:37, ఈ యస్ వి. యేసు రాకడ కేవలము ఒక ఆశ్చర్యకరమైన సంఘటన మాత్రమే కాదు అయితే దేవునికి మరియు మానవజాతికి మధ్య ప్రారంభమయిన నూతన నిబంధన. యేసు మనలను మన పాపములనుండి రక్షించుటకు వచ్చాడు, దీనిని మత్తయి 1:21 తెలియజేస్తుంది.

ఆమె యొక కుమారుని కనును ఆయన తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు. పౌలు ఈ వర్తమానమును బలపరుస్తాడు, అదే విధముగా చాలా శక్తివంతముగా రోమా 8:1నందు తెలియజేశాడు. అదేమనగా కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్నవారికి ఏ శిక్షావిధియు లేదు ( ఈ యస్ వి). ఈ ప్రకటన ఒక నిరీక్షణ మరియు స్వాతంత్ర్యము. యేసు మన పాపము మరియు అవమానమును సిలువమీద భరించాడు, పాపక్షమాపణను మాత్రమే కాకుండ ప్రియమైన దేవుని పిల్లలుగ నూతన గుర్తింపును తీసుకొనివచ్చాడు.

## పాపక్షమాపణ యొక్క శక్తి!

యేసుక్రీస్తు ద్వారా మనము పొందుకొనిన పాపక్షమాపణ చాలా లోతుగా దేవుని సమాధానముతో కట్టబడినది. ఈ పాపక్షమాపణ పాపము యొక్క మరియు అవమానము యొక్క బంధకములను కూల్చివేస్తుంది, నూతనముగా కనుగొనబడిన స్వాతంత్ర్యములో నడుచుటకు మనలను అనుమతిస్తుంది. పౌలు కొలొస్సయులకు వ్రాసిన విధముగా 1:13-14, ఆయన మనలను అంధకారసంబంధమైన అధికారములో నుండి విడుదల చేసి, తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా చేసెను. ఆ కుమారునియందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగు-చున్నది. ఈ సత్యమును హత్తుకొనుట ద్వార గతములో కలిగియున్న బరువునుండి మనలను విడిపిస్తుంది, నేరము అను భారమును ఎత్తివేసి మరియు ప్రస్తుతము మనము సంపూర్ణముగా జీవించుటకు మనలను బలపరుస్తుంది. కాబట్టి క్రిస్టమస్, ఆ స్వాతంత్ర్యమును ఉత్సవముగా జరుపుకొనునదిగా అగును- ధైర్యముతో దేవుని సన్నిధిని చేరు స్వాతంత్ర్యము, మన పాత పొరపాట్లతో ఎంతమాత్రము గుర్తించబడము.

తరువాయి భాగము 6వ పేజిలో


ఉపవాసదినము ప్రతిష్ఠించుడి వ్రత దినము ఏర్పరచుడి. యెహోవాను బతిమాలుకొనుటకై
పెద్దలను దేశములోని జనులందరిని మీ దేవుడైన యెహోవా మందిరములో సమకూర్చుడి. యోవేలు 1.14.

ఒక్కరోజు ఉపవాస ప్రార్థన

ప్రపంచములోని సంఘములలో మరియు సమాజములలో ఉజ్జీవము కొరకు

14.12.2024 రెండవ శనివారము

ఉదయము 9 నుండి సాయంకాలము 4 గంటల వరకు

దేవుని సంఘము భారతదేశము, ప్రతిధ్వనించు పిలుపు

10, మహమ్మద్ అబ్దుల్లా 2వ వీధి, చేపక్, చెన్నై-600 005, ఇండియా

ప్రత్యేక అతిథులు

ప్రార్థనా అభిషేకముతో దేవుని సేవకులు!

ప్రేమతో మిమ్ములందరిని ఆహ్వానించుచున్నాము!

ఇతర పట్టణములలో మరియు దూరముగా ఉన్న విశ్వాసులు మా ప్రతిధ్వనించు పిలుపు
యూట్యూబ్ లైవ్ ప్రత్యక్ష ప్రసారమును ఆన్‌లైన్ ద్వారా వీక్షించి ప్రార్థనలో పాలుపంపులు పొందండి.

మేము క్రింది వాటికొరకు ప్రార్థించుదుము

. ఇతర సంఘములు! . ఇతర కమ్యూనిటి ప్రజలు! . ఇతర దేశాలు!!!

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## డిశంబర్ 19 2024 నుండి 2025 జనవరి 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

డిశంబర్ 19. మా ఉపసంపాదకులందరు మరియు వారి కుటుంబములను బట్టి

డిశంబర్ 20. మా సువార్త ముద్రణాయంత్రము మరియు దానియొక్క ప్రభావవంతమైన ఉద్యోగస్థుల యొక్క నిరంతర ఆపరేషన్‌ను బట్టి

డిశంబర్ 21. మా సీనియర్ పాస్టర్ మరియు ఆయన కుటుంబము మీద దైవిక కాపుదలను, సమస్త కీడులనుండి వారిని కాపాడుచున్నందును బట్టి

డిశంబర్ 22. మా మిషన్ పనివారి కదలని సమర్పణను బట్టి

డిశంబర్ 23 దేవుని కనికరము మరియు కృప మన ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, మరియు గ్రేట్ కమీషన్ భాగస్వాములు మరియు వారి కుటుంబములను కాపాడుచున్నందును బట్టి

డిశంబర్ 24. మా పరిచర్య పనివారి కుటుంబములమీద ఆయన సమృద్ధి ఆశీర్వాదములనుబట్టి

డిశంబర్ 25. లోకరక్షకుడైన యేసుక్రీస్తు, మనందరిని విడిపించుటకు వచ్చినందుకు

డిశంబర్ 26. ఈ సంవత్సరము మా క్రిస్టమస్ ఉత్సవములన్నిటిని ఆశీర్వదించి-నందుకు

డిశంబర్ 27. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల, మరియు మా వేదాంత కరస్పాండెన్స్ కోర్సు అను మొదలగువాటినందు శక్తివంతమైన పని అక్కఱలో ఉన్నవారికి సహాయము చేస్తున్నందున

డిశంబర్ 28. ప్రత్యేక మీటింగ్స్ మరియు 2024 సంవత్సరమంతయు ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల సెమినార్స్‌నందు ఆయన ఆశీర్వాదములనుబట్టి.

డిశంబర్ 29. ఈ సంవత్సరమంతయు దైవిక కాపుదలతో దేవుడు తన సేవకులను ఆశీర్వదించినందుకు

డిశంబర్ 30. ఈ సంవత్సరమంతయు క్రైస్తవ సంస్థల యొక్క సఫలవంతమైన ఆపరేషన్‌ను బట్టి

డిశంబర్ 31. 2024వ సంవత్సరములో మా అక్కఱన్నిటిని ఆశ్చర్యకరముగా తీర్చినందుకు.

జనవరి 01. ఆయన నడిపింపు మరియు చదువరులందరిమీద మరియు ప్రపంచవ్యాప్తముగా ఉన్న ప్రజలమీద ఆయన ఆశీర్వాదములను బట్టి మరియు 2025వ సంవత్సరములోనికి ఆయన మనలను నడిపించుచున్నందుకు

జనవరి 02. 2025వ సంవత్సరముకొరకు నూతన వాగ్దానములు, నిరీక్షణను మరియు ఆశీర్వాదములను అన్ని సంఘములకు మరియు విశ్వాసులకు తీసుకొనివస్తున్నందుకు

జనవరి 03 క్రైస్తవ సంస్థలన్నిటిమీద మరియు సంఘములమీద 2024వ సంవత్సరమంతయు నిరంతర ఆశీర్వాదములను కుమ్మరించినందుకు

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

జనవరి 04. ప్రపంచమంతట మానవత్వము మరియు సమాధానము అభివృద్ధి చెందుటకు

జనవరి 05. నూతన వ్యాధులనుండి కాపుదల మరియు ప్రపంచమంతట ఉన్న ప్రజలందరికొరకు మంచి ఆరోగ్యము కొరకు

జనవరి 06. అన్ని సంఘములకు వ్యతిరేకముగా ఉన్న కీడు ప్రభావములనుండి దైవిక కాపుదల కొరకు

జనవరి 07. దైవిక జ్ఞానముచేత ప్రపంచ నాయకులందరు నడిపించబడునట్లు, ప్రజలందరి క్షేమము కొరకు పనిచేయుటను బట్టి

జనవరి 08. ద ప్రిన్సిపాల్, టీచర్స్, విద్యార్థులు, మరియు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సుల కొరకు

జనవరి 09. దేవుని యొక్క బలమైన హస్తము పాస్టర్ యస్. శ్యామ్ సెల్వరాజ్ మరియు ఆయన కుటుంబమును 2025వ సంవత్సరమంతయు కాపాడునట్లు

జనవరి 10. దేశాల మధ్య సమాధానము మరియు ఆర్థిక అభివృద్ధి కొరకు

జనవరి 11. అంతట కుటుంబములలో మానవత్వము కొరకు

జనవరి 12. ఈ నెలలోని అక్కఱల విషయములో దేవుని సహాయము కొరకు

జనవరి 13. మా సీనియర్ పాస్టర్ యొక్క జీవిత చరిత్రను వ్రాయుటలో సఫలత చెందునట్లు

జనవరి 14. మా పరిచర్య విస్తరణ మరియు ప్రపంచమంతట సువార్త విస్తరించబడునట్లు

జనవరి 15. యౌవనుల మధ్య హింస ముగించబడునట్లు మరియు వారు పరిశుద్ధాత్మతో నింపబడునట్లు

జనవరి 16. క్రైస్తవులు దేవుని మాటను అనుసరించునట్లు మరియు క్రీస్తువంటి జీవితమును జీవించునట్లు

జనవరి 17. సరియైన మరియు సమర్పణ కలిగిన ఉద్యోగస్థులను మా సంస్థకు అనుగ్రహించునట్లు

జనవరి 18. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, గ్రేట్ కమీషన్ భాగస్వాములు మరియు వారి కుటుంబములమీద దేవుని ఆశీర్వాదముల కొరకు

4వ పేజి తరువాయి భాగము...

## విరిగిన ప్రపంచములో నిరీక్షణ!

పండుగ దీపముల మధ్య మరియు సంతోషకరమైన కూడికల మధ్య, అనేకులు నిశ్శబ్ధముగా విరిగిపోయిన జీవితము, భ్రమ మరియు నిరాశలతో పెనుగులాడుతారు. అనుదిన జీవితములోని శ్రమలు వడకట్టిన సంబంధములు, హింసకు గురియైన సంఘములు, మరియు పోగొట్టుకొనుట వలన భారమైన బాధ- సంతోషకరమైన సమయమును కప్పివేస్తుంది. అటువంటి ప్రపంచములో, క్రీస్తు పుట్టుక నిరీక్షణ యొక్క స్థిరమైన దీపమును అనుగ్రహిస్తుంది.

యేసు యొక్క పుట్టుక మానవులపట్ల దేవునికి ఉన్న మార్పులేనటువంటి సమర్పణ గుర్తుచేస్తుంది. లోకమునకు వెలుగుగా, ఆయన చీకటికి వ్యతిరేకముగా ప్రకాశించును. యోహాను సువార్త 8.12 స్థిరపరచునదేమనగా, మరల యేసు నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగుగలిగి యుండునని వారితో చెప్పెను. (ఈ యస్ వి). జీవితము భారంగా అనిపించినప్పుడు కూడా ఈ వెలుగు నిరీక్షణను తీసుకొని వస్తుంది.

అపొస్తలుడైన పౌలు మనకు జ్ఞాపకము చేయునది ఏమనగా మన నిరీక్షణ క్రీసునందు మనము ఉంచిన విశ్వాసమునందు లంగరు వేయబడినది - ఈ నిరీక్షణ ప్రస్తుతము మరియు భవిష్యత్తు కాలములను తాకుతుంది. రోమా 15.13 నందు, అతడు ప్రార్థన చేసినదేమనగా, కాగా మీరు పరిశుద్ధాత్మశక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు నిరీక్షణకర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను సమాధానముతోను మిమ్మును నింపునుగాక. యేసు తీసుకొని వచ్చు నిరీక్షణను గురించి మనము ఆలోచించినప్పుడు, ఈ క్రిస్టమస్‌నందు మనము ఇతరులతో ఈ నిరీక్షణను వంచుకొనుటకు పిలువబడ్డాము, బాధపడుచున్నవారికి క్రీస్తునందు ఓదార్పు లభిస్తుందని నిశ్చయముగా చెప్పుటకు పిలువబడ్డాము.

## నిరీక్షణలేనివారికి నిరీక్షణ!

క్రిస్టమస్ వర్తమానము నిరీక్షణ లేకపోవటముచేత భారము మోసుకొనిచున్న వారికి సహాయము చేసే చేతిని విస్తరింపజేస్తుంది. అనేకులు పోగొట్టుకొనుట లేక జీవితము భారముగా ఉన్నట్లుగా భావించడము, జీవితముయొక్క కష్టములచేత క్రుంగిపోవడము అను వెందలగువాటితో బాధపడుచున్నారు. అయినప్పటికి ప్రవక్తయైన యిర్మీయా ఈ విషయమును మనకు జ్ఞాపకము చేస్తున్నాడు, నేను మిమ్మునుగూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణకలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు, ఇదే యెహోవా వాక్కు. యిర్మీయా 29.11, యన్ ఐ వి.

యేసు ఈ నిరీక్షణను కలుగజేయును. ఆయన జీవితము మరియు ఉపదేశములు ఆదరణను మరియు ఉద్దేశమును అనుగ్రహించును, మన పరిస్థితులు మన యోగ్యతను లేక శక్తిని నిర్ణయించలేవని మనకు నిశ్చయతను తెలియజేస్తుంది. ఒక అర్థము కొరకు ఎదురుచూచున్న లోకమునందు, క్రిస్టమస్ వర్తమానము మనము యేసునందు విశ్వాసముంచాలని కోరుకొనుచున్నది, ఆయనే జీవితముయొక్క చీకటి క్షణాలలో కూడ నిరీక్షణను కలుగజేయును.

శ్రమలతో కూడిన లోకములో సమాధానాధిపతిగా యేసు!

మన ప్రపంచము లెక్కలేనన్ని సవాళ్లను ఎదుర్కొంటుంది- పోరాటము, దారిద్ర్యము, అన్యాయము, మరియు విభజన. మనము యేసుక్రీస్తు పుట్టుకను ఉత్సవముగా జరుపుకొనుచున్నప్పుడు, మనకు జ్ఞాపకము చేయబడినదేమనగా ఈ సమస్యల ప్రాముఖ్యతను పరిష్కరించుటకు ఆయన వచ్చాడు.

యేసు సమాధానమును భరించువాడు మాత్రమే కాదు, ఆయన దానియొక్క సారాంశమైయున్నాడు, మన స్వంత జీవితములలో సమాధానకర్తలుగా ఉండుటకు మనలను పిలిచాడు. మత్తయి 5:9 సెలవిచ్చునదేమనగా, సమాధానపరచువారు ధన్యులు వారు దేవుని కుమారులనబడుదురు (ఈ యస్ వి). తన పరిచర్యయంతటిలో, అట్టడుగు వర్గాలను చేరదీయడము, శత్రువులను సమధానపరుచుట మరియు విరిగిన హృదయము గలవారిని స్వస్థపరచుట ద్వారా సమాధానమును స్థాపించుటకు ఉదాహరణగా నిలిచారు. ఆయన ఉదాహరణ మన సంబంధములలో మరియు సంఘములలో సమాధానమును చురుకుగా వెంబడించునట్లు మనలను ప్రోత్సాహపరుస్తుంది.

## సంఘ బాధ్యత!

శ్రమలలో ఉన్న ప్రపంచమునకు క్రీస్తు సమాధానమును తీసుకొని వచ్చుటలో సంఘము ఎంతో ప్రాముఖ్యమైన బాధ్యతను పోషిస్తున్నది. క్రీస్తు శరీరముగా, దేవుని ప్రేమ మరియు కృప నిజమైన, ప్రత్యక్షమైన మార్గములలో చూపించుటకు మనము పిలువబడ్డాము. ఎఫెసీ... 2:14-16 నందు పౌలు వ్రాసినదేమనగా, ఆయన మన సమాధానమైయుండిమీకును మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును తన శరీరమందు కొట్టివేయుట చేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెను. (ఈ యస్ వి).

ఈ వాక్యభాగము నొక్కి చెప్పునదేమనగా క్రీస్తు ద్వారా, మధ్యగోడలు పడగొట్టబడి మరియు ఐక్యత స్థాపించబడినది. ఈ విభజన ప్రపంచములో, సంఘము నిరీక్షణను ఇచ్చు దీపమై యుండాలి, పాపక్షమాపణ మరియు సమాధానమునకు మాదిరిగా ఉండాలి. మన చర్యలు క్రీస్తు అనుగ్రహించు సమాధానమునకు శక్తివంతమైన నిబంధనగా ఉండాలి.

....Contd. to page 8

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE
REACHING NATIONS

NEHEMIAH BIBLE COLLEGES,
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Qualification : 10th Standard & above
Rush for admission! Medium :Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
Diploma in Theology
Recognised by International Christian Leaders & Senior Pastors for the past 55 years
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## MAIN CHURCH PROGRAMMES

1. Prayer Service : 24 hours
2. **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikan.
3. **BIBLECOR -** Basic Bible Courses (English, Tamil & Hindi)
4. Theological Correspondence Courses: English & Tamil
5. Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery)
6. Great Commission Partners (Network of Pastors)
7. Training Programmes – Seminars & Retreats
8. Crusades
9. Literature Distribution and Follow Up
10. Gospel Printing Press - Publications
11. St. Paul's Matriculation School - Village English High School
12. Sunday Schools (Chepauk) : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday
13. **Early Morning Service : 5.30 a.m. Sunday**
14. **Preliminy Service : 8.00 a.m. Sunday**
15. **Tamil Service : 8.30 a.m. Sunday**
16. **Youth Meeting : 11.00 a.m. Sunday**
17. **Fellowship Lunch : 1.00 p.m. Sunday**
18. **Hindi Service : 4.00 p.m. Sunday**
19. **Telugu Service : 5.00 p.m. Sunday**
20. **English & Hindi Service : 6.00 p.m. Sunday**
21. Feedback Time : 7.30 p.m. Sunday
22. Women's Prayer : 5.30 p.m. Wednesday
23. Men's Prayer : 7.00 p.m. Friday
24. Discipleship Meeting : 6.00 p.m. Saturday
25. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
26. Special Holy Communion : 6.00 a.m. 1st day of each month
27. Ministers' Meeting : 6.00 p.m. First Saturday
28. Parents' Prayer : 4.00 p.m. First Sunday
29. Night Prayer : 9.30 p.m. Third Friday
30. Fasting Prayer : 9:30 a.m. Second Saturday
31. Holy Communion : Second Sunday Services
32. Youth / Kid Prayer : 10.00 p.m. daily (over phone)
33. Staff Devotion : 9.00 a.m. daily
34. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించు నుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957,
CHEPAUK, CHENNAI-600 005.
Ph: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell: 98410 71852, 95661 31858
E.mail: biblecor@yahoo.co.in

## WANTED

# PRINCIPAL
## for
**CHRISTIAN MATRICULATION SCHOOL**
**at**
**Chennai.**

We need well qualified, experienced, dedicated, hard working and mission oriented Christian.

Apply to :
E.mail: biblecor@yahoo.co.in
WhatsApp: (+91) 97908 05460

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)



## వైఫల్యాలు విజయానికి నిచ్చెనలు!
## MY FAILURES WERE LADDERS FOR SUCCESS!

ప్రతిధ్వనించు పిలువు ప్రారంభమునుండి, మన పరిచర్య వ్యక్తిగత ప్రార్థన, సమూహపు ప్రార్థన, ఉపవాసము, మరియు రాత్రి ప్రార్థనకు గొప్ప ప్రాముఖ్యతను ఇచ్చినది. ఈ పరిచర్య మానవ శక్తి లేక ఆర్థిక శక్తిమీద కట్టబడలేదు, అయితే ప్రార్థన శక్తిమీద కట్టబడినది.

కొన్ని సమయాల్లో, దేవుడు మనము సవాళ్లను ఎదుర్కొనుటకు వ్యతిరేకులైన వారిని తీసుకొనివచ్చాడు, ఇతర సమయాలలో, ఆయన నాకు సహాయము చేసే ప్రజలు నా చుట్టు ఉండునట్లు చేశాడు. దీనంతటి ద్వారా, దేవుడు ఆశ్చర్యకరమైన మార్గములో నన్ను నడిపించాడు.

వెనుకకు చూచినప్పుడు, ఆయనను ఎరుగని ప్రజల మధ్య మరియు చివరకు మా పరిచర్యను వ్యతిరేకించిన వారి మధ్య ఆయన నన్ను ఏ విధముగా నడిపించాడో నేను చూచుదును, అయినప్పటికి ఆయన పని పూర్తియైనది. ప్రతిధ్వనించు పిలువు ద్వారా, అనేకమంది ప్రజలు ఆసాధారణమైన సూచకక్రియలను మరియు అద్భుతములను వారి జీవితములలో అనుభవించారు.

మా రాత్రి ప్రార్థనలు మరియు సాయంకాలపు సన్నివేశాలు ప్రజలకు అనేక ఆశీర్వాదములను తీసుకొనివచ్చాయి, మరియు అన్నిటికంటే ముఖ్యముగా నేను ఈ మీటింగులకు ప్రాధాన్యతను ఇచ్చాను. ప్రారంభములో, కొంతమంది మాత్రమే హాజరయ్యారు  మా చుట్టు ఉన్నవారు ప్రత్యేకముగా కనిపించారు. ఏది ఏమైనా, సంఖ్య పెరుగుచున్న కొలది, ఏకరీతిగా ఉన్న మా పాటలు మరియు ప్రార్థనలు కొంతమంది ఇరుగుపొరుగువారికి అసౌకర్యమును కలిగించాయి, వారు దానిని చొరబాటుగా చూశారు. ఒక ప్రతిష్టకలిగిన ఆరాధన స్థలము లేకపోవుట వలన, మేము మా ప్రార్థనలను తీరము దగ్గరకు మార్చుకున్నాము.

ప్రజలు ఎక్కువగుచున్నకొలది మరియు అనేకమంది ప్రజలు ఆశీర్వదించబడుచున్న కొలది, మేము నూతన సవాళ్లను ఎదుర్కొన్నాము. ఈ కష్టములు ఉన్నప్పటికి, ఈ మీటింగులను నిరంతరము కొనసాగించాలని భావించాము మరియు ఇది దేవుని పనిలో నిరంతరము ముందుకు సాగునట్లు నా హృదయములో లోతైన భారమును కలుగజేసినది.

ఈ సవాలును పరిష్కరించుటకు, ఒక ప్రార్థనా భాగస్వామి మరియు నేను ఆసక్తితో మా మోకాళ్లమీద మోకరించి అర్థరాత్రివరకు ఆసక్తితో ప్రార్థించుటకు ప్రారంభము చేశాము. ఏదో ఒక విధముగా ప్రభువు జోక్యము చేసుకోవాలని మేము అడిగాము. అనేక రోజులు, అధికసంఖ్యలో ఇటువంటి మీటింగులను నిర్వహించుటకు దేవుడు మమ్ములను బలపరచాడు, కళ్యాణమంటపములను బాడుగకు తీసుకొని వీటిని మేము జరిపాము. దేవుడు బలమును మరియు సమర్పణను ఈ ప్రార్థన మీటింగులను సమర్పణ మరియు త్యాగముతో జరిపించుటకును అనుగ్రహించాడు.

తత్ఫలితముగా, ఎవరి కనికరము అక్కఱ లేకుండ మా స్వంత భవనములో కూడుకోవడానికి ప్రభువు మమ్ములను ఆశీర్వదించాడు. మన దేవుడు అద్భుతములు చేయువాడు కాడా? ఈ విజయము సాధించుటకు అనేక సంవత్సరములు పట్టినది, మేము పట్టుదలతో సహిస్తు ఓపికతో వేచియుండవలసియుండెను.

ప్రియమైన చదువరి, దేవుడు ఎల్లప్పుడు వెంటనే పనిచేయడు. ఆయన మన సహనమునకు విలువను ఇస్తాడు మరియు ప్రార్థనలో ఆసక్తితో కూడిన ఆత్మను అనుగ్రహిస్తాడు. సరియైన సమయములో, దేవుడు మిమ్ములను హెచ్చించును. అప్పటివరకు, దేవుని బలమైన హస్తము క్రింద దీనమనస్కులైయుండుము. దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులై యుండుడి. 1 పేతురు 5:6.

************

6వ పేజి తరువాయి భాగము.....

### భయము, చింత మరియు నిరాశనుండి మానవ హృదయమును స్వస్థపరచుట!

సెలవు కాలము తరచుగా భయము, చింత మరియు నిరాశ అనేవాటిని అనేకులకు అధికము చేస్తుంది.సమాజ ఆశలు మరియు వ్యక్తిగత ఇబ్బందులకు మధ్య ఉన్న తారతమ్యము అధికమైన ఉద్వేగములకు నడిపిస్తుంది. ఏది ఏమైనా, యేసు బలమైన స్వస్థత మరియు అలసిపోయిన మన ఆత్మలకు పునరుద్ధరణను అనుగ్రహించును.

### దేవుని సన్నిధియొక్క నిశ్చయత!

చింత సమయాలలో, దేవుడు మనలను తన సన్నిధిని వెదకమని ఆహ్వానిస్తున్నాడు. 23వ కీర్తన 4వ 2వచనములో, దావీదు ఈ విధముగా ప్రకటించు-చున్నాడు, గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను నీవు నాకు తోడైయుందువు నీ దుడ్డుకఱ్ఱయు నీ దండమును నన్ను ఆదరించును. (ఈ యస్ వి). దేవుని సన్నిధియొక్క నిశ్చయత మన శ్రమలలో మనము ఎల్లప్పుడు ఒంటరి కాదని మనకు జ్ఞాపకము చేస్తుంది.

అదనముగా, 1వ పేతురు 5 : 7నందు మన చింత యావత్తు దేవుని మీద వేయుడి ఏలయనగా ఆయన మిమ్మును గురించి చింతించుచున్నాడు అని మనలను ప్రోత్సాహపరచు మాటలు వ్రాయబడి-యున్నాయి. (యన్ ఐ వి). భరించుటకు ఎటువంటి భారమైన ఆయనకు భారము కాదు. మన భయములు మరియు చింతలు దేవునికి అప్పగించుట ద్వార, మనము లోతైన విడుదలను మరియు ఆయన సమాధానము యొక్క కషాయమును అనుభవించుదుము.

## యేసు ద్వారా స్వస్థపరచబడుట!

విరిగిన హృదయము గలవారిని మరియు బాధపడువారిని పునరుద్ధరించుటకు యేసు వచ్చాడు. నిరాశ సమయాలలో, మన బలమునకు ఆధారముగా మనము ఆయన వైపునకు తిరుగవచ్చును.

యెషయా 61:1, ప్రవక్త సెలవిచ్చునదే-మనగా, ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది దీనులకు సువర్తమానము ప్రకటించుటకు యెహోవా నన్ను అభిషేకించెను నలిగిన హృదయముగలవారిని దృఢపరచుటకును చెరలోనున్నవారికి విడుదలను బంధింపబడినవారికి విముక్తిని ప్రకటించుటకును. ( ఈ యస్ వి).

ఈ వాగ్దానము ఉద్వేగ, ఆత్మీయ మరియు శారీరక స్వస్థతకు కూడ విస్తరిస్తుంది. క్రీస్తు వైపు చూడటము ద్వారా మనము ఆదరణను పొందుకొందుము అనగా ఆయన మన బాధను అర్థము చేసుకుంటాడని తెలుసుకోవడము ద్వారా. మన భారములు ఆయన పాదముల యొద్ద ఉంచి స్వస్థతను మరియు నిరీక్షణను పొందుకొనుటకు ఆయన మనలను ఆహ్వానించుచున్నాడు.

## యేసు - సమాధానమునకు అంతిమ మూలము!

మనము జీవిత సంక్లిష్ట పరిస్థితులను నావిగేట్ చేస్తున్నప్పుడు, యేసు అంతిమ సమాధానము అని గుర్తించడము చాలా ప్రాముఖ్యము.

ఆయన శ్రమలలో సమాధానమును కలుగజేయుట మాత్రమే కాదు నిత్య నిరీక్షణకు పునాదిని వేస్తాడు.

## అనుదిన జీవితములో సమాధానమును కౌగలించుకొనుట!

ఈ సమాధానమును అనుభవించుటకు, మనము క్రీస్తుతో ప్రార్థన, లేఖనము, మరియు సహవాసము ద్వారా సంబంధమును ఖచ్చితముగా కలిగియుండాలి. మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచుకొనుడి ( ఫిలిప్పీ...4:8) (ఈ యస్ వి). ఈ లక్షణములమీద మన మనస్సును ఉంచుట ద్వారా, మనము దేవుని సమాధానమును మన అనుదిన జీవితములలోనికి ఆహ్వానిస్తున్నాము.

గలతీయులకు వ్రాసిన పత్రిక 5:22-23 వరకు, పౌలు ఆత్మ ఫలమును గురించి మాట్లాడాడు, ఇందులో సమాధానము కూడ ఉన్నది. మనము ఆత్మయందు నడిచి మరియు దేవునికి సమర్పించుకొన్నప్పుడు, మనము సహజముగా మన సంబంధములలో మరియు ఎంపికలలో ఈ సమాధానమును మూర్తీభవిస్తాము. సమాధానము ఒక అనుభవము మాత్రమే కాకుండ జీవిత విధానము అవుతుంది, మన ప్రేమ మరియు ఇతరులపట్ల కనికరము ద్వారా తెలియజేయబడుతుంది.

## సమాధానవరమును పంచుకొనుట!

రూపాంతరము చెందే క్రీస్తు సమాధానమును మనము అనుభవించుచున్నప్పుడు, దానిని లోకముతో పంచుకొనుటకు మనము పిలువబడ్డాము. విభజన కలిగి మరియు విశ్రాంతి లేని సమాజములో, మన క్రైస్తవ సాక్ష్యము క్రీస్తునందు నిరీక్షణను కనుగొనుటకు ఒక నిబంధనగా మారుతుంది. మనతోపాటు దేవుని సమాధానమును అనుభవించుటకు ఇతరులను ఈ క్రిస్టమస్‌నకు ఆహ్వానిద్దాము.

## ముగింపు నిజమైన క్రిస్టమస్ ఆత్మ

క్రిస్టమస్ అనునది కేవలము విశ్రాంతి-దినము కంటే ఎక్కువైనది, అది దైవిక వర్తమానమైన సమాధానము, నిరీక్షణ మరియు స్వస్థత అనువాటిని కప్పి ఉంచుతుంది. మనము యేసు పుట్టుకను ఉత్సవముగా జరుపుకొనుచున్నట్లుగా, నిజమైన సమాధానము ఆయనతో సంబంధమును కలిగియుండటములో సంబంధము కలిగియున్నదని మనకు జ్ఞాపకము చేస్తుంది. పాపమునుండి మన స్వాతంత్ర్యము, విరిగిన జీవితాల మధ్య ఆయన అనుగ్రహించు నిరీక్షణ మరియు సమాధానపరచువారుగా ఉండుటకు ఆయన పిలుపు అను ఇవన్నియు ఈ కాలముయొక్క ప్రాముఖ్యతను గ్రహించుటకు ఇది మనలను లోతులలోనికి నడిపిస్తుంది.

అల్లకల్లోలము మరియు విభజన అను భావములు తరచుగా కలిగిన ఈ ప్రపంచములో, యేసు నిరీక్షణను ఇచ్చు దీపముగా మరియు సమాధానపరచు వ్యక్తిగా నిలువబడతాడు. ఆయన ప్రేమద్వారా, మనము దేవుని హృదయమును ప్రతిబింబింపజేస్తాము, ఇబ్బందిలో ఉన్న ప్రపంచమునకు ఆయన సమాధానమును పంచుతాము. ఆయన సమాధానము మనలను రూపాంతరము చెందునట్లు చేయుటచేత మనము నిజమైన క్రిస్టమస్ ఆత్మను కౌగలించుకుందాము మరియు ఆ సమాధానమును ఇతరులకు విస్తరింపజేద్దాము.

అపొస్తలుడైన పౌలుగారి మాటలలో, క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలుచుండనియ్యుడి, ఇందుకొరకే మీరొక్క శరీరముగా పిలువబడితిరి, మరియు కృతజ్ఞులైయుండుడి. (కొలొస్స....3.15). ఈ క్రిస్టమస్ ఈ సమాధానమునకు మనలను దగ్గరకు తీసుకొని వచ్చును గాక, క్రీస్తునందు వేరుపారునట్లు చేయునుగాక, మరియు అక్కఱలో ఉన్న ప్రపంచమునకు దీనిని పంచుటకు మనలను బలపరచునుగాక.

************

## వెంటనే కావలసినవి

అత్యంత వేగముతో ప్రతిధ్వనించు పిలుపు విస్తరించుచున్నది, మేము మిషన్‌మీద మనస్సు, సమర్పణ మరియు నమ్మకస్థులైన స్త్రీ, పురుషులైన అభ్యర్థులును క్రింది వాటి కొరకు అక్కఱ కలిగియున్నాము.

- మా ప్రధాన సంఘమునకు పుల్‌టైమ్ ఉప కాపరులు
- చెన్నైలోని మా శాఖ సంఘములకు పుల్ టైమ్ ఉపకాపరులు
- పుల్‌టైమ్ భద్రతా సిబ్బంది
- డి టి పి ఆపరేటర్లు మరియు టైపిస్టులు
- ఇంగ్లీషు మరియు ఇతర భాషలలో వ్రాయటము మరియు మాట్లాడటము బాగుగా వచ్చినవారు
- పరిపాలనలో ఆసక్తి కలిగిన కార్యాలయ మేనేజర్లు
- మా పరిచర్యను అభివృద్ధిలోనికి తీసుకొని వెళ్ళు వాలంటీర్లు
- పుల్‌టైమ్ డ్రైవర్లు
- మెట్రిక్యులేషన్ పాఠశాల కొరకు ప్రిన్సిపాల్ మరియు టీచర్స్
- పుల్‌టైమ్ వంటచేయువారు (స్త్రీలు)
- పుల్‌టైమ్ హౌస్‌కీపింగ్ ఉద్యోగులు

**అర్హత మరియు అనుభవము ఆధారముగా జీతము**

ధరఖాస్తు చేసుకొనుము

వాట్సాప్ నంబర్: 98412 71858

E-mail:

Sam@echoofhiscall.org

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### 1. Bank : State Bank of India

Branch : Triplicane, Chennai-5
Name : S. Sam Selva Raj
A/C No. : 1023 2934 679
IFSC : SBIN 00 00 249
SWIFT CODE : SBI NIN BB 455

### 2. Bank : ICICI Bank

Branch : Anna Salai, Chennai-6
Name : Echo of His Call
A/C No. : 6038 0502 2319
IFSC : ICIC 000 6038

### 3. Bank : State Bank of India

(This Account is for Tax Exemption for Indians only )

Branch : Triplicane, Chennai-5
Name : Echo of His Call Educational Trust
A/C No. : 1023 2923 805
IFSC : SBIN 00 00 249

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ
*****
E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-    జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్ము‌ను నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

ECHO OF HIS CALL

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th DECEMBER, 2024

If un-delivered please return to:
ECHO OF HIS CALL (TELUGU)
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**